నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమల బెడద, వీధిదీపాలు, ఇతర ఏ సమస్యలు ఉన్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని వారు చెప్పారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఓల్డుబోయినపల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఐడీపీఎల్ 33/11కేవీ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా సోమవారం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని బోయినపల్లి సీబీడీ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌వీఐసీ కో ఆపరేటివ్ సొసైటీ, ఏపీటెక్ టవర్స్, ఐడీపీఎల్ ఎస్ఎస్ ఏజే పాలిమర్స్, ఓబ్లం, బాలానగర్, ఈఎంఆర్ టెక్నాలజీ, టీఐ బాలానగర్, సత్య ఇంజనీరింగ్ రాయల్ ఇంజనీరింగ్ కంపెనీలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలియజేశారు.

కాంగ్రెస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్



జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన జూబ్లీహిల్స్‌లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధిని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సీనియర్ సిటిజన్ ప్రతినిధులు

అల్లాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సీనియర్ సిటిజన్ బిల్డింగ్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కార్డియాలజీ, న్యూరాలజీ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను పరీక్షించిన వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డా.వికాస్, న్యూరాలజిస్ట్ డా. ప్రవళిక, గాయత్రి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, ప్రతినిధులు జితేందర్, సీనియర్ సిటిజన్స్ ఫోరం గాయత్రి నగర్ కాలనీ అధ్యక్షుడు సూరిబాబు, ప్రతినిధులు రామ్మోహన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డలో ప్రచారం చేస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం

బీఆర్ఎస్‌తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి

● కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా కార్పొరేటర్ ఎర్రగడ్డ డివిజన్‌లోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ ఎంతో పాటుపడ్డారని, ఆ అభివృద్ధిని కొనసాగించాలంటే మాగంటి సునీత గెలవాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువుకు పూర్వవైభవం

- నాడు కబ్జాలమయం
- నేడు నీటితో నిండు కుండలా...
- కొనసాగుతున్న సుందరీకరణ పనులు
- హైడ్రాకు జనం ప్రశంసలు



నిండుకుండలా నీళ్లతో కళకళలాడుతున్న నల్లచెరువు

కూకట్‌పల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోనే అత్యధికంగా చెరువులు ఉన్న ప్రాంతంగా కూకట్‌పల్లి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కూకట్‌పల్లి గ్రామానికే తలమానికంగా ఉన్న నల్లచెరువు గతంలో కొంత ఆక్రమణకు గురికావడంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణలను తొలగించి చెరువు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.

కబ్జాలతో నాడు 16 ఎకరాలు.. నేడు 30 ఎకరాల విస్తీర్ణం

కబ్జాల బారిన పడి ఒకప్పుడు కేవలం 16 ఎకరాల విస్తీర్ణానికి కుంచించుకుపోయిన నల్లచెరువు రూపురేఖలు హైడ్రా రాకతో నేడు పూర్తిగా మారిపోయాయి. నల్లచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన 16 వ్యాపార సముదాయలను పూర్తిగా తొలగించారు. సుమారు 4 మీటర్ల మేర చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా తొలగించారు. స్థానిక ఎమ్మెల్యే అక్కడ ఉన్న పట్టాదారులతో పాటు స్థానికులతో పలుమార్లు చర్చలు జరిపారు. చివరకు నల్లచెరువు విస్తీర్ణం 30 ఎకరాలుగా స్థిరీకరించారు. పూడిక తీయడం, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వర్షాలు కురుస్తుండటంతో నల్లచెరువులోకి భారీగా నీరు చేరి పూర్వవైభవాన్ని సంతరించుకుంది. దీంతో స్థానికులు హైడ్రా అధికారుల కృషిని ప్రశంసిస్తున్నారు.

కలలో కూడా ఊహించలేదు

కూకట్‌పల్లి నల్లచెరువును కబ్జాల చెర నుంచి విడిపించిన హైడ్రా అధికారులు అందులో ఉన్న వ్యర్థాలను బయటికి పంపించారు. పూడిక తీయడంతో వర్షం నీరు చేరి చెరువు నేడు నీళ్లతో కళకళలాడుతోంది. నల్లచెరువు ఇలా అభివృద్ధి చెందుతుందని కలలో కూడా అనుకోలేదు. ఎన్ని విమర్శలు వచ్చినా వాటిని తట్టుకొని చెరువుని అభివృద్ధి చేసిన హైడ్రా అధికారులను మేము అభినందిస్తున్నాం.

- కిరణ్ కూకట్‌పల్లి



నల్లచెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

సుందరీకరణ పనుల్లో వేగం పెంచండి

వాకింగ్ ట్రాక్ పనులకు ఆటంకం కలగొద్దు

సీసీ కెమెరాలు బిగించాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమ సిబ్బందితో కలిసి ఆదివారం నల్లచెరువును పరిశీలించారు. చెరువు వద్ద జరుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. చెరువు చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించారు. అనంతరం రంగనాథ్ మాట్లాడుతూ, ఈ నెలాఖరుకల్లా చెరువులో తవ్వకాలు పూర్తి చేసి వర్షపునీటితో నిండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు సుందరీకరణ పనుల్లో వేగంగా పెంచాలని అధికారులను ఆదేశించారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు ఇప్పటికే సగం పూర్తయ్యాయని, మిగతా పనులు కూడా ఎక్కడా ఆగకుండా అధికారులు చూడాలన్నారు. సీసీ కెమెరాలు బిగించాలన్నారు. సీనియర్ సిటిజన్స్, మహిళలు సేదతీరేలా విశ్రాంతి మందిరాలు ఏర్పాటు చేయలన్నారు. చెరువుకు నలువైపులా బెంచీలు, ఔషధ మొక్కలను నాటాలన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకొని ఆరోగ్యం మెరుగుపడే విధంగా దానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

● కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ఆకాంక్షించారు. హోప్ ఆఫ్ హంగర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారీ తేజం పేరుతో 20మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చారు. మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆదివారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు అలేఖ్య, వెంకటేశ్వరరావు, రవికిరణ్, మీరయ్య, ఇందిరారాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

● ఎస్‌ఐ సరితారెడ్డి



జెండా ఊపి 3కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ సరితారెడ్డి

బాలానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని బాలానగర్ అడ్మిన్ ఎస్‌ఐ సరితారెడ్డి సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3కే రన్ నిర్వహించారు. రన్ ఫర్ నేషన్ పేరుతో నిర్వహించిన 3కే రన్‌ను ఎస్‌ఐ సరితారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు మద్యం, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. దేశం గర్వించదగ్గ పౌరులుగా రాణించాలని యువతకు సూచించారు. ఈ ర్యాలీ బాలానగర్ ఐడీపీఎల్ చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్ మైదానం వరకు సాగింది. ర్యాలీలో అసోసియేషన్ సభ్యులు, యువత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సతీష్‌రావు జన్మదిన వేడుకలు



సతీష్‌రావును గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇన్‌చార్జి ఎర్రబెల్లి సతీష్‌రావు జన్మదిన వేడుకలు ఆదివారం ఎల్లమ్మబండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై సతీష్‌రావును గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

కేపీహెచ్‌బీకాలనీ/ అల్లాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో సోమవారం వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్టు టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు. కూకట్‌పల్లి డివిజన్‌కు సంబంధించి మదీనాగూడ 33/11కేవీ సబ్‌స్టేషన్ ఆవరణలో సమావేశం ఉంటుందని డీఈ జేఎల్ జనప్రియ, ఏడీఈ ప్రసాద్‌లు తెలిపారు. అదే విధంగా అల్లాపూర్, కొండాపూర్‌కు డివిజన్‌కు సంబంధించి కొత్తగూడ సబ్‌స్టేషన్ ఆవరణలో ఉంటుందని డీఈ శ్యాంకుమార్, ఏడీఈ మాణిక్యాలు, సెక్షన్ మేనేజర్ రాకేశ్‌గౌడ్‌లు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్‌కు సంబంధించి హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉంటుందని ఏడీఈ ఆదినారాయణ, ఏఈ వాణిలు తెలిపారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని వారు చెప్పారు. ఈ అవకాశాన్ని కూకట్‌పల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 23, వంకాయ 40, బెండకాయ 52, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 50, క్యాబేజీ 22, బీన్స్ 80, క్యారెట్ 65, గోబిపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 60, గోరుచిక్కుడు 65, బీట్‌రూట్ 45, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 50, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 45, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. కార్యాలయానికి వచ్చే వీలు కాని పక్షంలో ఫోన్‌లోనూ అధికారులను సంప్రదించి సమస్యలను చెప్పవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	గోవర్ధన్‌గౌడ్	9154299633
డీఈఈ	నిఖిల్‌రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి ఏఈ	ఆశా	7331189482
బాలానగర్ ఏఈ	సునీల్‌కుమార్	7331170683
కూకట్‌పల్లి ఏఈ	సాయిప్రసన్న	7995007398
వివేకానందనగర్ ఏఈఈ	నిఖిల్	9948152336
డీఈఈ	రమేశ్	9909732030
హైదర్‌నగర్ ఏఈఈ	సీలం రాజీవ్	7995009083

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	రమేశ్	9949994029
డీఈఈ	బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ ఏఈ	రంజిత్	7337367270
బాలాజీనగర్ ఏఈఈ	వర్షిణి	9381121636
అల్లాపూర్ ఏఈ	రంజిత్	7337367270
డీఈఈ	స్రవంతి	9701362691
మూసాపేట్ ఏఈఈ	శైలజ	9347357473
ఫతేనగర్ ఏఈఈ	రాధాకృష్ణ	9703896873

ఇళ్ల మధ్య వైన్‌షాప్‌తో అవస్థలు

తప్పతాగి రోడ్లపై తిష్టవేస్తున్న మద్యం ప్రియులు

ఆ మార్గంలో వెళ్లేందుకు జంకుతున్న మహిళలు, యువతులు

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్‌తో నిత్యం ట్రాఫిక్ జామ్

నివాసాల మధ్య మద్యం షాప్ వద్దంటున్న కాలనీ మహిళలు



ఇళ్ల మధ్య సెల్లార్‌లో ఏర్పాటు చేసిన వైన్ షాపు



సాయిబాబా ఆలయం వద్ద పడేసిన ఖాళీ మద్యం బాటిళ్లు, మద్యం మత్తులో పడుకున్న మహిళ

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జనావాసాల మధ్య ఏర్పాటు చేసి వైన్‌షాపు వల్ల కాలనీవాసులు... ముఖ్యంగా మహిళలు, యువతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదర్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో ఉన్న వైన్‌షాపు సుమారు 1000కిపైగా కుటుంబాలకు సమస్యగా మారింది. వైన్స్‌కు పక్కనే కేపీహెచ్‌బీకాలనీ మెట్రోస్టేషన్ ఉంది. ఇక్కడ రాత్రిళ్లు మెట్రోస్టేషన్ వద్ద మద్యం ప్రియులు పడుకుంటున్నారు. దీనికితోడు అర్ధరాత్రి మద్యం తాగి ఇక్కడ తిష్టవేస్తున్న వ్యభిచారిణులు దారిని పోయే ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు.

● ఇక్కడ వైన్ షాపు ఏర్పాటు వద్దంటూ స్థానికులు, మహిళలు ప్రతిసారీ గగ్గోలు పెడుతున్నా షాపు ఏర్పాటు మాత్రం ఆగడం లేదు. ఆలయం, స్కూల్, కళాశాలల సమీపంలో వైన్స్ ఏర్పాటు చేయకూడదనే నిబంధన ఉన్నా వాటిని తుంగలో తొక్కుతున్నారు. కూతవేటు దూరంలో సాయిబాబా ఆలయం, కళాశాల ఉన్నప్పటికీ వాటి దూరం తప్పుగా చూపించి ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకుని పర్మిషన్ ఇచ్చారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. భాగ్యనగర్ కాలనీకి వచ్చే ప్రధాన రహదారి కావడం వల్ల మహిళలు, పిల్లలు ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తారు. చీకటిపడితే మద్యం ప్రియుల హడావుడితో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

సెల్లార్‌లో షాప్

ఈ వైన్స్‌ను సెల్లార్‌లో ఏర్పాటు చేశారు. కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేదు. దీంతో షాపునకు వచ్చే వారు బైక్‌లు, ఆటోలను రోడ్లపైనే నిలిపి మద్యం కోసం వెళ్లడంతో నిత్యం ట్రాఫిక్‌జాం ఏర్పడుతోంది. ఒక్కోసారి కనీసం ద్విచక్రవాహనం వెళ్లే అవకాశం కూడా ఉండదు. కాలనీవాసుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని భాగ్యనగర్‌కాలనీ ప్రధాన రహదారిలో ఈ దఫా వైన్‌షాపునుకు అనుమతి ఇవ్వొద్దని, తమ విజ్ఞప్తిని కాదని వైన్‌షాపు ఏర్పాటు చేస్తే కాలనీ మహిళలంతా కలిసి ఎక్సైజ్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

వైన్‌షాపుతో తీవ్ర ఇబ్బందులు

వైన్‌షాప్ పరిసరాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం ప్రియులు పీకలదాక తాగి నానా హంగామా సృష్టిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, యువతులు రోడ్లపై రాకపోకలు సాగించ లేని పరిస్థితి ఉంది. రోడ్డుకు అడ్డంగా వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల కాలనీవాసులు రాకపోకలు సాగించలేకపోతున్నారు. కొందరు తాగి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌పై కూర్చోవడం, పడుకోవడం చేస్తున్నారు. వీరి ఆగడాల వల్ల మద్యంషాపు పక్కన ఉన్న భవనాల్లో ఎవరు నివాసం ఉండకపోవడంతో ఖాళీగా ఉన్నాయి.

- సైదేశ్వరరావు రావూరి, భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు



కమ్మ సంఘం వనభోజన మహోత్సవం

బహదూర్‌పల్లిలోని కమ్మ సంఘం భవనంలో ఆదివారం కమ్మసంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కేజీఎఫ్ ఛైర్మన్ కుసుమకుమార్, బండిరమేష్, మన్నే సతీష్‌కుమార్, అడుసుమిల్లి శ్రీనివాస్ రావు, అప్పసాని రాజేష్, స్థానిక నాయకులు. -(దుండిగల్ ఆంధ్రజ్యోతి)



కాపు సంఘం సభ్యులతో శంభీపూర్ కృష్ణ

ఐక్యమత్యంగా ఉంటేనే అభివృద్ధి

నిజాంపేట, నవంబరు 2(ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం వచ్చిందంటే వనభోజనాల సందడి మొదలవుతుందని బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. ఆదివారం బాచుపల్లిలోని కాసాని ఫామ్‌హౌస్‌లో కాపు సంఘం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ, ప్రతీ సంవత్సరం కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సంఘం సభ్యులు ఐక్యమత్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతారన్నారు. మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటేష్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, స్థానిక నాయకులు, కౌశల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



గాజులరామారంలోని పగిడి ప్రతాప్‌రెడ్డి గార్డెన్‌లో ఆదివారం శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. -గాజులరామారం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి)



పడి పూజలో భరత్‌సింహారెడ్డి, అయ్యప్ప స్వామి భక్తులు

అయ్యప్ప పడిపూజ

పేట్‌బషీరాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని బీరప్పనగర్‌లో అయ్యప్పస్వామి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. . కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, పలువురు డివిజన్ నాయకులతో పాటు భక్తులు పాల్గొన్నారు.



ఆహ్వానం

కుత్బుల్లాపూర్ డివిజన్ మాణిక్యనగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీన జరిగే మహా కుంభాభిషేకం, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని కోరుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు.
- కుత్బుల్లాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి)



వెన్నెలగడ్డ హెన్నా చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క

గుర్రపు డెక్క తొలగింపులో నిర్లక్ష్యం

● దుర్వాసన, దోమల బెడదతో స్థానికుల ఇక్కట్లు

పేట్‌బషీరాబాద్, నవంబరు 2(ఆంధ్రజ్యోతి) : చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెక్క కుళ్లిపోయి దుర్వాసన రావడంతో పాటు దోమలు వృద్ధి చెంది కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని జీడిమెట్ల డివిజన్‌లోని వెన్నెలగడ్డ హెన్నా చెరువు సమీపంలో నివాసముంటున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. సాయంత్రం అయితే చాలు దోమలు తమ ఇళ్లపై దండయాత్ర చేస్తున్నాయని, దోమలు కుట్టడంతో చిన్నారులు మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడుతున్నారని హెన్నా చెరువు పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు హడావుడిగా వచ్చి తూతూ మంత్రంగా డెక్కను తొలగించిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి వెన్నెలగడ్డ హెన్నా చెరువులో పెరుగుతున్న గుర్రపు డెక్కను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ట్రాఫిక్ మళ్లింపులతో అవస్థలు

పైప్‌లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యం

వాహనాలను దారి మళ్లిస్తున్న పోలీసులు

ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్న వాహనదారులు



రోడ్డు మూసివేతతో ట్రాఫిక్ జామ్



గోదావరి హోమ్స్ వద్ద మూసివేసిన రోడ్డు

పేట్‌బషీరాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులోని స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు జీడిమెట్ల పరిధిలో చేపట్టిన దారి మళ్లింపు చర్యలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జీడిమెట్ల, షాపూర్‌నగర్, రంగా భుజంగా థియేటర్ సమీపంలోని చౌరస్తాలో, జీడిమెట్ల గ్రామ సమీపంలోని మయూరి బార్ సమీపంలో పోలీసు బారికేడ్లు ఏర్పాటు చేసి శుక్రవారం ఉదయం నుంచి దారి మళ్లిస్తున్నారు.

- గతంలోనే సుచిత్రా సిగ్నల్స్ దగ్గర దారి మళ్లించడంతో జీడిమెట్ల గ్రామం నుంచి గోదావరి హోమ్స్ .. కుత్బుల్లాపూర్ గ్రామం మీదుగా వెళ్లేందుకు వీలుండేది. గోదావరి హోమ్స్ సమీపంలోని ప్రధాన రహదారిని ట్రాఫిక్ పోలీసులు మూసివేయడంతో ప్రయాణికులు ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్‌కు రావాలంటే 30 నిమిషాలు ట్రాఫిక్‌లో చిక్కుకోవల్సి వస్తోంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని సమయానికంటే ముందే తమ గమ్యస్థానాలకు చేరుకుంటే బాగుంటుందని అధికారులు సూచిస్తున్నారు.
- పద్మానగర్ రింగ్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలు తృవ్యాలీ వద్దకు వచ్చి అక్కడ మలుపుకుని సుచిత్రకు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడ భారీ వాహనాలను మలుపు తిప్పేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. భారీ వాహనాలు ఆగిపోవడంతో పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతోంది.
- ఈ ట్రాఫిక్ మళ్లింపుల వల్ల వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడకుండా సులభంగా తమ గమ్యస్థానాలు చేరుకునేందుకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ట్రాఫిక్ ఎక్కడా నిలిచిపోకుండా అన్ని జెంక్షన్ల వద్ద విధిగా ట్రాఫిక్ పోలీసులు ఉండేలా చర్యలు తీసుకోవాలి.
- స్టీల్ బ్రిడ్జి నిర్మాణం దాదాపు సంవత్సరంపైనా పడుతోందని అధికారులంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉంది.

సుచిత్ర చౌరస్తాలోని డివైడర్లు తొలగించాలి

స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలున్నాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు సుచిత్ర చౌరస్తా వద్ద ఉన్న డివైడర్లను తొలగించి, గతంలో మాదిరిగానే వాహనాల, రాకపోకలు సాగేలా చూడాలి. దీంతో ఈ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది.
- భాస్కర్‌రెడ్డి, వెన్నెలగడ్డ



సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

యువత సమాజహితానికి పాటుపడాలి

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆదివారం స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ గ్రౌండ్‌లో నిర్వహించిన 3కే రన్‌ను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, జీడిమెట్ల సీఐ మల్లేశంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత తమలోని శక్తిని తెలుసుకుని సమాజ హితం కోసం పని చేస్తే ప్రపంచాన్నే మార్చే ఆయుధంగా మారతారన్నారు. యువత డ్రగ్స్, మద్యం వంటి వాటికి దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలన్నారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు నిఘా పెట్టి వారు వక్రమార్గంలో వెళ్లకుండా చూసుకోవాలన్నారు. అనంతరం 3కే రన్‌లో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు కార్యక్రమంలో డా.కిరణ్ గ్రంధి, మోహన్‌రావు, శ్రీకాంత్, మధుబాబు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

● ఎస్‌ఐ సరితారెడ్డి

బాలానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని బాలానగర్ అడ్మిన్ ఎస్‌ఐ సరితారెడ్డి సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3కే రన్ నిర్వహించారు. రన్ ఫర్ నేషన్ పేరుతో నిర్వహించిన 3కే రన్‌ను ఎస్‌ఐ సరితారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు మద్యం, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.



రోడ్డుపై నిలబడి నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి: సీపీఐ

నిజాంపేట, నవంబరు 2(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని మల్లన్న ఆలయం నుంచి జర్నలిస్టు కాలనీకి వెళ్లే రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైందని సీపీఐ మండల కార్యదర్శి పి.శ్రీనివాస్ మండిపడ్డారు. రోడ్డును ముంచెత్తుతున్న మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఆ ప్రాంతంలో రోడ్డుపై ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ దారిలో మురుగు నీరు ప్రవహిస్తున్నా మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని మండి పడ్డారు. మురుగునీరు రోడ్డుపై పారుతుండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు కల్పించుకొని జర్నలిస్టు కాలనీకి వెళ్లే రహదారిలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత విభాగం ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి యాదయ్య, పి. దస్తగిరి, ఉపేంద్ర,నరసమ్మ, లక్ష్మీ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

● కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ఆకాంక్షించారు. హోప్ ఆఫ్ హంగర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారీ తేజం పేరుతో 20మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చారు. మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆదివారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్థానికులు అలేఖ్య, వెంకటేశ్వరరావు, రవికిరణ్, మీరయ్య, ఇందిరా రాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.



ఐడీపీఎల్ సిగ్నల్స్ చౌరస్తాలో రోడ్డుపై పారుతున్న తాగునీరు

తాగునీటి వృథాను పట్టించుకోరాయె!

పేట్‌బషీరాబాద్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్ల విలువైన తాగు నీరు రోడ్డు పాలవుతోంది. రంగారెడ్డి నగర్ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీలో జలమండలి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఐడీపీఎల్ సిగ్నల్స్ వద్ద నీరు విడుదల సమయంలో తాగునీరు నిత్యం రహదారిపై వరదలా ప్రవహిస్తోంది. ఈ రోడ్డు మీదుగా నిత్యం కార్యాలయానికి వెళ్లే జలమండలి అధికారులు తాగునీరు రోడ్డు పాలవుతున్నా పట్టించుకోకపోవడంపై స్థానికులు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయం పరిధిలోని పలు ప్రాంతాల్లో నిత్యం ఎక్కడో ఒకచోట నీరు రోడ్డు పాలవుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా ఉండటం లేదు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన జలమండలి జీఎం సెక్షన్ల పరిధిలో క్షేత్ర స్థాయిలో తిరగడం లేదు. దీనిని ఆసరా చేసుకొని కిందిస్థాయి సిబ్బంది నీరు లీకేజీలవుతున్నా అరికట్టేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. లీకేజీలపై అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు, నీటి సరఫరా వాల్వ్‌లను విప్పే సిబ్బంది నిర్లక్ష్యంతోనే నీరు వృథా అవుతోందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగు నీరు వృథా అవుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సదర్ సందడి

జగద్గిరిగుట్ట లాస్ట్‌బస్టాప్ వద్ద యాదవుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సదర్ ఉత్సవం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జేకే శేఖర్‌యాదవ్, పాలకృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు. - (జీడిమెట్ల, ఆంధ్రజ్యోతి)

విరాళం



నిజాంపేటలోని మధురానగర్‌లో అష్టలక్ష్మి ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందజేస్తున్న మేకల రవి. -(నిజాంపేట, ఆంధ్రజ్యోతి)

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బంది

దుండిగల్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపల్‌లోని మల్లంపేట ఆకాష్ లే-అవుట్‌లో నిర్వహించిన ఉచిత ఫిజియో థెరపీ, డెంటల్ హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. భార్గవి ఫిజియోథెరపీ, ఒబిసిటీ క్లినిక్ మల్లంపేట, చైత్యన్య డెంటల్ క్లినిక్, విజయ డయాగ్నోస్టిక్స్ సంయుక్తంగా పల్లవి స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంప్‌కు కాలనీ వాసులు, గ్రామస్తు లు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యులు కార్తీకేయన్ రాజు, దంతవైద్యులు మధు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీపల్లవి స్కూల్ యజమానులు శ్రవన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఐటీ సెల్ కన్వీనర్ శశాంక్ రాజు, ఆకాష్ లే-అవుట్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బెగరా బస్తీ వాసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కాంగ్రెస్ హయాంలోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి: కూన

గాజులరామారం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని బెగరా బస్తీలోని నల్లపోచమ్మ గుడి నుంచి మహంకాళీ ఆలయం వరకు కొత్తగా సీసీ రోడ్డు వేసేందుకు రూ. 47 లక్షలు మంజూరయ్యాయి. ఈ రోడ్డు పనులను ఆదివారం ఆయన స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలోనే కుత్బుల్లాపూర్‌లో ఎంతో మంది నిరు పేదలకు గూడు, రేషన్ కార్డు, సంక్షేమ పథకాలు అందాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎన్నడూ లేని విధంగా అమలు చేస్తున్నారన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషితో నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, ఇంద్రసేన గుప్తా, ఆర్ . బాలరాజు, ఎం సాగర్, విద్యాసాగర్, వెంకట్‌రెడ్డి , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

రోడ్లపై భారీగా నిలిచిన నీరు ● రాకపోకలకు ఇబ్బందిపడ్డ ప్రజలు



మహాదేవపురంలో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు

గాజులరామారం, నవంబరు 2(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లో ఆదివారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. షాపూర్‌నగర్, చింతల్, జీడిమెట్ల, గాజులరామరం, కొంపల్లి తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో వాహనదారులు తడిసి ముద్దయ్యారు. కొందరు తడవకుండా రోడ్ల పక్కన ఉన్న హోటళ్లు, షాపుల్లో వెళ్లారు. పలుచోట్ల రోడ్లపై వర్షం నీటితో పాటు మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు పొంగిపొర్లింది. దుర్వాసనతో జనం ఇబ్బంది పడ్డారు. రోడ్లపై వరద నీరు ప్రవహించడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది.



చింతల్‌లో కురుస్తున్న వర్షం



షాపూర్‌నగర్‌లో వర్షం



గోదారిహోమ్స్‌లో రహదారిపై పారుతున్న వర్షపు నీరు

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

మియాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సోమవారం "విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని" నిర్వహిస్తున్నట్లు ఏడీఈ హరికృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, మియాపూర్, కూకట్‌పల్లి సబ్ డివిజన్‌లలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మియాపూర్ సబ్ డివిజన్ కార్యాలయంలో (మదీనాగూడ సబ్‌స్టేషన్) నిర్వహించే కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏడీఈ ప్రసాద్, డివిజనల్ ఇంజనీర్ జనప్రియలు పాల్గొంటారని తెలిపారు. గచ్చిబౌల్లి సబ్‌స్టేషన్‌లో నల్లగండ్ల, గచ్చిబౌలి, తారానగర్, చందానగర్, వసంత్‌నగర్, హఫీజ్‌పేట్ వాసులు పాల్గొనాలని అధికారులు తెలిపారు. ఉదయం 10.30 నుంచి 1.30 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



మాజీ కార్పొరేటర్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

బీఆర్ఎస్‌లోకి మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి

చందానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతారెడ్డి ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అంతకు ముందు శేరిలింగంపల్లి, చందానగర్ ప్రాంతాలకు చెందిన దాదాపు రెండు వేల మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నవతారెడ్డి భారీ ర్యాలీ నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేయాలని కేటీఆర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, చందర్‌రావు, రాజయ్య, మల్లికార్జున్‌శర్మ, పురుషోత్తం, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా పాల్గొన్నారు.



సతీష్‌రావును గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఘనంగా సతీష్‌రావు జన్మదిన వేడుకలు

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆల్విన్‌కాలనీ డివిజన్ ఇన్‌చార్జి ఎర్రబెల్లి సతీష్‌రావు జన్మదిన వేడుకలు ఆదివారం ఎల్లమ్మబండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై సతీష్‌రావును గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



శాస్త్రీనగర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు దుర్గాప్రసాద్, గోపాలరావు తదితరులు

జూబ్లీహిల్స్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి దుర్గాప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం శాస్త్రీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీజేపీ అభివృద్ధిని వివరిస్తూ దీపక్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గోపాలరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 23, వంకాయ 40, బెండకాయ 52, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 50, దొండకాయ 35, చిక్కుడుకాయ 60, గోరుచిక్కుడు 65, ఆలుగడ్డ 23, ఉల్లిగడ్డ 24, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 40, పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఇళ్ల మధ్య వైన్‌షాప్‌తో అవస్థలు

తప్పతాగి రోడ్లపై తిష్టవేస్తున్న మద్యం ప్రియులు

ఆ మార్గంలో వెళ్లేందుకు జంకుతున్న మహిళలు, యువతులు

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్‌తో నిత్యం ట్రాఫిక్ జామ్

నివాసాల మధ్య మద్యం షాప్ వద్దంటున్న కాలనీ మహిళలు

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): జనావాసాల మధ్య ఏర్పాటు చేసి వైన్‌షాపు వల్ల కాలనీవాసులు... ముఖ్యంగా మహిళలు, యువతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదర్‌నగర్ భాగ్యనగర్ కాలనీలో ఉన్న వైన్‌షాపు సుమారు 1000కిపైగా కుటుంబాలకు సమస్యగా మారింది. వైన్స్‌కు పక్కనే కేపీహెచ్‌బీకాలనీ మెట్రోస్టేషన్ ఉంది. ఇక్కడ రాత్రిళ్లు మెట్రోస్టేషన్ వద్ద మద్యం ప్రియులు పడుకుంటున్నారు. దీనికితోడు అర్థరాత్రి మద్యం తాగి ఇక్కడ తిష్టవేస్తున్న వ్యభిచారిణులు దారిని పోయే ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు.

- ఇక్కడ వైన్ షాపు ఏర్పాటు వద్దంటూ స్థానికులు, మహిళలు ప్రతిసారీ గగ్గోలు పెడుతున్నా షాపు ఏర్పాటు మాత్రం ఆగడం లేదు. ఆలయం, స్కూల్, కళాశాలల సమీపంలో వైన్స్ ఏర్పాటు చేయకూడదనే నిబంధన ఉన్నా వాటిని తుంగలో తొక్కుతున్నారు. కూతవేటు దూరంలో సాయిబాబా ఆలయం, కళాశాల ఉన్నప్పటికీ వాటి దూరం తప్పుగా చూపించి ఎక్సైజ్ అధికారులు మామూళ్లు తీసుకుని పర్మిషన్ ఇచ్చారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. భాగ్యనగర్ కాలనీకి వచ్చే ప్రధాన రహదారి కావడం వల్ల మహిళలు, పిల్లలు ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తారు. చీకటిపడితే మద్యం ప్రియుల హడావుడితో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.



ఇళ్ల మధ్య సెల్లార్‌లో ఏర్పాటు చేసిన వైన్ షాపు



సాయిబాబా ఆలయం వద్ద పడేసిన ఖాళీ మద్యం బాటిళ్లు, మద్యం మత్తులో పడుకున్న మహిళ

సెల్లార్‌లో షాప్

ఈ వైన్స్‌ను సెల్లార్‌లో ఏర్పాటు చేశారు. కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేదు. దీంతో షాపునకు వచ్చే వారు బైక్‌లు, ఆటోలను రోడ్లపైనే నిలిపి మద్యం కోసం వెళ్లడంతో నిత్యం ట్రాఫిక్‌జాం ఏర్పడుతోంది. ఒక్కోసారి కనీసం ద్విచక్రవాహనం వెళ్లే అవకాశం కూడా ఉండదు. కాలనీవాసుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని భాగ్యనగర్‌కాలనీ ప్రధాన రహదారిలో ఈ దఫా వైన్‌షాపునకు అనుమతి ఇవ్వొద్దని, తమ విజ్ఞప్తిని కాదని వైన్‌షాపు ఏర్పాటు చేస్తే కాలనీ మహిళలంతా కలిసి ఎక్సైజ్ ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు.

వైన్‌షాపుతో తీవ్ర ఇబ్బందులు

వైన్‌షాప్ పరిసరాల్లో రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం ప్రియులు పీకల దాక తాగి నానా హంగామా సృష్టిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, యువతులు రోడ్లపై రాకపోకలు సాగించ లేని పరిస్థితి ఉంది. రోడ్డుకు అడ్డంగా వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల కాలనీవాసులు రాకపోకలు సాగించలేకపోతున్నారు. కొందరు తాగి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌పై కూర్చోవడం, పడుకోవడం చేస్తున్నారు. వీరి ఆగడాల వల్ల మద్యంషాపు పక్కన ఉన్న భవనాల్లో ఎవరు నివాసం ఉండకపోవడంతో ఖాళీగా ఉన్నాయి. **- సైదేశ్వరరావు రావూరి, భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు**

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: కార్పొరేటర్

హైదర్‌నగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ ఆకాంక్షించారు. హోప్ ఆఫ్ హంగర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారీ తేజం పేరుతో 20మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చారు. మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆదివారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు అలేఖ్య, వెంకటేశ్వరరావు, రవికిరణ్, మీరయ్య, ఇందిరారాణి, హైమావతి పాల్గొన్నారు.



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్

త్వరలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ పనులు పూర్తి

- కార్పొరేటర్ హమీద్‌పటేల్

గచ్చిబౌలి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరికీ ఉపయోగపడేలా మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. కొండాపూర్ డివిజన్ సిద్ధిక్‌నగర్ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో తాగునీటి బోరుకు కార్పొరేటర్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రాజరాజేశ్వరీ నగర్‌లో మెడిప్రిక్స్ ఫార్మసీ ఆధ్వర్యంలో హోలీస్టిక్ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరానికి హాజరైన వారికి డాక్టర్లు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అందుకు రోజూ వ్యాయామం చేయాలని కార్పొరేటర్ హమీద్ పటేల్ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ స్పోక్స్ పర్సన్ బాలకృష్ణ, రాజరాజేశ్వరీ నగర్ కాలనీ అధ్యక్షుడు విజయకృష్ణ, మధుముదిరాజ్, సంతోష్, రమణ, విశ్వేశ్వరరావు, అజయ్ సింగ్, శ్రీనివాస్, చంద్రకాంత్, స్థానికులు తిరుపతిరెడ్డి, నందు, గణపతి, వినోద్‌యాదవ్, యాదయ్యగౌడ్, ఆనంద్‌చౌదరి, దిలీప్, రవీందర్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ హమీద్ పటేల్

సమాజంలో శాంతి స్థాపనకు బ్రాహ్మణులు కృషి చేయాలి

ఖేల్‌కాలనీ, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): సమాజంలో శాంతి స్థాపనకు బ్రాహ్మణులు కృషి చేయాలని ప్రణీత్ నిర్మాణసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కామరాజు నరేంద్రకుమార్ అన్నారు. అఖిల బ్రాహ్మణ సమాజాభివృద్ధి సమాఖ్య బీహెచ్‌ఈఎల్ శాఖ ఆధ్వర్యంలో భెల్ టౌన్‌షిప్‌లోని అసోసియేషన్ కార్యాలయంలో సమావేశం, 60వ కార్తీకమాసం మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి జీవీఎస్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు పూర్వ కమిటీ సభ్యులు, వృద్ధులను సన్మానించారు. అనంతరం దాతల సహకారంతో నిర్మించిన నూతన సముదాయాన్ని అసోసియేషన్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ రామచంద్రమూర్తి, కమిటీ సభ్యులు ప్రసాద్, గోపాలకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నూతనంగా నిర్మించిన సముదాయాన్ని ప్రారంభిస్తున్న సంఘం ప్రతినిధులు, అతిథులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చందానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే ఫ్లైఓవర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద దాదాపు 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతి చెందాడని స్థానికులు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాలుగు నెలలుగా ఫ్లైఓవర్ ప్రాంగణంలో భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని విచారణలో తెలిసిందని, అనారోగ్యంతో మృతి చెంది ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చందానగర్ పోలీసులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు, సీనియర్ సిటిజన్ ప్రతినిధులు

అల్లాపూర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సీనియర్ సిటిజన్ బిల్డింగ్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కార్డియాలజీ, న్యూరాలజీ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. సీనియర్ సిటిజన్లను పరీక్షించిన వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డా.వికాస్, న్యూరాలజిస్ట్ డా. ప్రవళిక, గాయత్రి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, ప్రతినిధులు జితేందర్, సీనియర్ సిటిజన్స్ ఫోరం గాయత్రి నగర్ కాలనీ అధ్యక్షుడు సూరిబాబు, ప్రతినిధులు రామ్మోహన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి 3కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ సరితారెడ్డి

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- ఎస్‌ఐ సరితారెడ్డి

బాలానగర్, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని బాలానగర్ అడ్మిన్ ఎస్‌ఐ సరితారెడ్డి సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3కే రన్ నిర్వహించారు. రన్ ఫర్ నేషన్ పేరుతో నిర్వహించిన 3కే రన్‌ను ఎస్‌ఐ సరితారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు మద్యం, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. దేశం గర్వించదగ్గ పౌరులుగా రాణించాలని యువతకు సూచించారు. ఈ ర్యాలీ బాలానగర్ ఐడీపీఎల్ చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ సర్కిల్ మైదానం వరకు సాగింది. ర్యాలీలో అసోసియేషన్ సభ్యులు, యువత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



బెగరా బస్తీ వాసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

కాంగ్రెస్ పేదల ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే కూన

గాజులరామారం, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని బెగరా బస్తీలోని నల్లపోచమ్మ గుడి నుంచి మహంకాళీ ఆలయం వరకు కొత్తగా సీసీ రోడ్డు వేసేందుకు రూ. 47 లక్షలు మంజూరయ్యాయి. ఈ రోడ్డు పనులను ఆదివారం ఆయన స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలోనే కుత్బుల్లాపూర్‌లో పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు కృషితో నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఇంద్రసేనారెడ్డి, ఇంద్రసేన గుప్తా, ఆర్ . బాలరాజు, ఎం సాగర్, విద్యాసాగర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి: సీపీఐ

నిజాంపేట, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని మల్లన్న ఆలయం నుంచి జర్నలిస్టు కాలనీకి వెళ్లే రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైందని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఆ ప్రాంతంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టు కాలనీకి వెళ్లే దారిలో మురుగు నీరు ప్రవహిస్తున్నా మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని మండిపడ్డారు.

నల్లచెరువుకు పూర్వ వైభవం

- నాడు కబ్జాలమయం
- నేడు నీటితో నిండు కుండలా...
- కొనసాగుతున్న సుందరీకరణ పనులు
- హైడ్రాకు జనం ప్రశంసలు

కూకట్‌పల్లి, నవంబరు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోనే అత్యధికంగా చెరువులు ఉన్న ప్రాంతంగా కూకట్‌పల్లి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కూకట్‌పల్లి గ్రామానికే తలమానికంగా ఉన్న నల్లచెరువు గతంలో కొంత ఆక్రమణకు గురికావడంతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణలను తొలగించి చెరువు అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించారు.

కబ్జాలతో నాడు 16 ఎకరాలు.. నేడు 30 ఎకరాల విస్తీర్ణం

కబ్జాల బారిన పడి ఒకప్పుడు కేవలం 16 ఎకరాల విస్తీర్ణానికి కుంచించుకుపోయిన నల్లచెరువు రూపురేఖలు హైడ్రా రాకతో నేడు పూర్తిగా మారిపోయాయి. నల్లచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన 16 వ్యాపార సముదాయలను పూర్తిగా తొలగించారు. సుమారు 4మీటర్ల మేర చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా తొలగించారు. స్థానిక ఎమ్మెల్యే అక్కడ ఉన్న పట్టాదారులతో పాటు స్థానికులతో పలుమార్లు చర్చలు జరిపారు. చివరకు నల్లచెరువు విస్తీర్ణం 30 ఎకరాలుగా స్థిరీకరించారు. పూడిక తీయడం, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వర్షాలు కురుస్తుండటంతో నల్లచెరువులోకి భారీగా నీరు చేరి పూర్వవైభవాన్ని సంతరించుకుంది. దీంతో స్థానికులు హైడ్రా అధికారుల కృషిని ప్రశంసిస్తున్నారు.



నిండుకుండలా నీళ్లతో కళకళలాడుతున్న నల్లచెరువు

కలలో కూడా ఊహించలేదు

కూకట్‌పల్లి నల్లచెరువును కబ్జాల చెర నుంచి విడిపించిన హైడ్రా అధికారులు అందులో ఉన్న వ్యర్థాలను బయటికి పంపించారు. పూడిక తీయడంతో వర్షం నీరు చేరి చెరువు నేడు నీళ్లతో కళకళలాడుతోంది. నల్లచెరువు ఇలా అభివృద్ధి చెందుతుందని కలలో కూడా అనుకోలేదు. ఎన్ని విమర్శలు వచ్చినా వాటిని తట్టుకొని చెరువుని అభివృద్ధి చేసిన హైడ్రా అధికారులను మేము అభినందిస్తున్నాం.

- కిరణ్ కూకట్‌పల్లి



కూకట్‌పల్లి నల్లచెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

సుందరీకరణ పనుల్లో వేగం పెంచండి

వాకింగ్ ట్రాక్ పనులకు ఆటంకం కలగొద్దు

సీసీ కెమెరాలు బిగించాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైడ్రా కమిషనర్ రంగనాథ్ తమ సిబ్బందితో కలిసి ఆదివారం నల్లచెరువును పరిశీలించారు. చెరువు వద్ద జరుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. చెరువు చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించారు. అనంతరం రంగనాథ్ మాట్లాడుతూ, ఈ నెలాఖరుకల్లా చెరువులో తవ్వకాలు పూర్తి చేసి వర్షపునీటితో నిండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు సుందరీకరణ పనుల్లో వేగంగా పెంచాలని అధికారులను ఆదేశించారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు ఇప్పటికే సగం పూర్తయ్యాయని, మిగతా పనులు కూడా ఎక్కడా ఆగకుండా అధికారులు చూడాలన్నారు. సీసీ కెమెరాలు బిగించాలన్నారు. సీనియర్ సిటిజన్స్, మహిళలు సేదతీరేలా విశ్రాంతి మందిరాలు ఏర్పాటు చేయలన్నారు. చెరువుకు నలువైపులా బెంచీలు, ఔషధ మొక్కలను నాటాలన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకొని ఆరోగ్యం మెరుగుపడే విధంగా దానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.